జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతిపక్షం - ప్రజలకోసం
నిజామాబాద్, కామారెడ్డి
శనివారం 4 జనవరి 2025 www.prajajyothinews.com పేజీలు :08

## టీపీసీసీ చీఫ్ ను కలిసిన వినయ్ రెడ్డి



**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:** హైదరాబాద్ లోని న్యూఎమ్మెల్యే క్వార్టర్స్ లో టీపీసీసీ చీఫ్ మహేశకుమార్ గౌడ్ను శుక్రవారం కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి వినయెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బైండ్ల ప్రశాంత్, ఆర్మూర్ పట్టణ అధ్యక్షుడు విజయ్ అగర్వాల్, అల్జాపూర్ కిరణ్ ఉన్నారు.

## ఇందూర్ నియోజకవర్గం..
# అభివృద్దే లక్ష్యం

**కొడంగల్ ఇచ్చిన నిధుల్లో 25% తెచ్చిన కాంగ్రెస్ నాయకులకు బహిరంగంగా సన్మానం చేస్తా**

**కాంగ్రెస్ నాయకుల అవాస్తవ ప్రచారానికి దీటైన రీతిలో స్పందించిన అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్**



ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి: భారతీయ జనతా పార్టీ ఇందూర్ జిల్లా పార్టీ కార్యాలయంలో సావిత్రి బాయ్ పులే 194వ జయంతి సందర్బంగా అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగింది.అనంతరం మీడియా సమావేశంలో ఎమ్మెల్యే గారు మాట్లాడుతు..ఇందూర్ నియోజకవర్గం అభివృద్దే లక్ష్యంగా, నగరంలో

## నేరాల నియంత్రణకు
# కృషి చేయాలి

**నిజామాబాద్ ఇంచార్జీ పోలీస్ కమిషనర్ సింధూశర్మ**



**ప్రజాజ్యోతి నిజామాబాద్ క్రైం,** ఈ కొత్త సంవత్సరంలో సిబ్బంది అందరూ నేరాల నియంత్రణకు కృషి చేయాలని, అందుకోసం ఒక ప్రణాళికను రూపొందిచుకోవాలని నిజామాబాద్ ఇంచార్జీ పోలీస్ కమిషనర్ సింధూశర్మ సూచించారు. నగరంలోని పోలీస్ కార్యాలయంలో శుక్రవారం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని ఎసిపి, సీఐ, ఎస్ హెచ్, ఎస్ఐలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. నేరాల నియంత్రణ కోసం ప్రతీ సిబ్బంది తమ పై అధికారుల సూచనలను తూచ తప్పకుండా పాటించాలని అన్నారు. ప్రధానంగా చట్టవ్యతిరేక కార్యాకలాపాలపై ప్రధానదృష్టి సారించాలని అన్నారు.

## కలెక్టరేట్లో ఘనంగాసావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు



**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి: నిజామాబాద్, జనవరి 3 :** ప్రముఖ సంఘ సంస్కర్త సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను గురువారం నిజామాబాద్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (కలెక్టరేట్)లో ఘనంగా

## గాయిత్రి అగ్రో ఇండస్ట్రీస్ రైస్ మిల్లు ను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్



## నూతన సంవత్సరంలో
# నూతనోత్తేజమే




**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:**లిగతాన్ని ప్రస్తుత జీవితంలో గణిస్తూ తప్పుఒప్పుల లెక్కలు సరిచూసుకుని ముందడుగులు వేయాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత కుంచాల అన్నారు.నిజామాబాద్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లాకోర్టు ప్రాంగణంలోని పిపి గంగారెడ్డి మెమోరియల్ హాల్ లో నిర్వహించిన నూతన సంవత్సర వేడుకలను బార్ అధ్యక్షుడు మల్లెపూల జగన్ మోహన్ గౌడ్,ఉపాధ్యక్షుడు రాజు,ప్రధాన కార్యదర్శి వసంత్ రావు,కార్యదర్శి దొన్పల్ సురేష్, కోశాధికారి దీపక్ లతో కలిసి కేక్ ను కట్

# నేరాల నియంత్రణకు కృషి చేయాలి

**నిజామాబాద్ ఇంచార్జీ పోలీస్ కమిషనర్ సింధూశర**



కోర్టు కేసుల విషయంలో త్వరితగతిన స్పందించాలని, పెట్రోలింగ్ వ్యవస్థను పటిష్ట పర్చాలని, నిఘా వ్యవస్థను ముమ్మరం చేయాలని సూచించారు. ఈ సమావేశంలో నిజామాబాద్ అదనపు పోలీస్ కమీషనర్ (అడ్మిన్) జి. బస్వారెడ్డి, ప్రొబేషనరి ఐపియస్ సాయికిరణ్ పత్తిపాక, నిజామాబాద్, ఆర్మూర్, బోధన్, సియస్బి, సిసిఆర్బి, సిసిఎ స్, సైబర్ క్రైమ్, సిటి.సి ఎసిపిలు, సిఐలు, ఎస్ఐలుపాల్గొన్నారు.

## జర్నలిస్టులను బెదిరించిన వ్యక్తిపై కేసు నమోదు

**ప్రజాజ్యోతి నిజామాబాద్ క్రైమ్:** నిజామాబాద్ నగరంలో మైనార్టీ ఏరియాలో జరిగిన అవినీతి, అక్రమాల గురించి వార్తలు రాసిన జర్నలిస్టులను ఇంట్లోకి వచ్చి దాడి చేస్తామని, చంపుతామని బెదిరించిన వ్యక్తిపై రెండో టౌన్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ యాసర్ ఆరాఫత్ తెలిపారు. నగరంలోని రెండవ టౌన్ ప్రాంతానికి చెందిన అశ్వక్ అహ్మద్ ఖాన్ గత నెలలో మార్నింగ్ టైమ్స్ దిన పత్రికలో కొన్ని అవినీతి అక్రమాల గురించి వార్తలు రాశారు. ఈ విషయంలో హఫీజ్ మహ్మద్ లాయిక్ ఖాన్ అనే వ్యక్తి ఖిల్లారోడ్డులోని ఒక ప్రైవేట్ ఫక్షన్ హాల్లో జరిగిన మీటింగ్ లో అశ్వక్ అహ్మద్ ఖాన్ ఇంట్లోకి వెళ్లి దాడి చేస్తామని హెచ్చరించాడు. అంతే గాకుండా గతంలో షకీర్ హుస్సేన్ అనే యువకుడికి పట్టిన గతే పడుతుందని బెదిరించిన విషయంపై ఫిర్యాదు చేయడంతో హఫీజ్ మహ్మద్ లాయక్ ఖాన్ పై బిఎన్ఎస్ యాక్ట్ క్రింద కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

## ఘనంగా సావిత్రిబాయి పూలే జన్మదినం.



**రెంజల్, జనవరి 03(ప్రజాజ్యోతి ):** రెంజల్ మండల కేంద్రంలోని సాటాపూర్ గ్రామంలో గల యుపిఎస్ పాఠశాలలో శుక్రవారం రోజున సావిత్రిబాయి పూలే జన్మదిన సందర్భంగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలవేసి పాఠశాలలోని ఉపాధ్యాయురాలను ఘనంగా సన్మానించారు. అనంతరం పాఠశాలలోని విద్యార్థులకు బహుమతులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రవి ఉపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి, గంగారం, పద్మాలత పరుశురాం తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఇందూర్ నియోజకవర్గం అభివృద్ధే లక్ష్యం



**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:** భారతీయ జనతా పార్టీ ఇందూర్ జిల్లా పార్టీ కార్యాలయంలో సావిత్రి బాయ్ పులే 194వ జయంతి సందర్భంగా అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగింది. అనంతరం మీడియా సమావేశంలో ఎమ్మెల్యే గారు మాట్లాడుతు..ఇందూర్ నియోజకవర్గం అభివృద్ధే లక్ష్యంగా, నగరంలో ఆగిపోయిన పనులను ప్రారంభించే దిశగా, పెండింగ్ లో ఉన్న నిధుల మంజూరుకై నిరంతరం ప్రభుత్వంతో మాట్లాడుతు సంబంధిత మంత్రులకు, ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుపోవడం జరుగుతుందని అలాగే నియోజకవర్గం అభివృద్ధి పై ఎప్పటికప్పుడు ఇక్కడ జిల్లా అధికారులతో సమీక్షలు నిర్వహించి డివిజన్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నానని తెలియజేసారు. నియోజకవర్గానికి రావలిసిన టి యు ఎఫ్ ఐ డి సి ఫండ్ 60 కోట్లు గత ప్రభుత్వం హయాంలో డివిజన్ కి కోటి రూపాయల చొప్పున మంజూరు చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక వాటిని నిలిపేసి అభివృద్ధికి అడ్డుగా నిలిచింది వాస్తవం అని అన్నారు. తను ఎమ్మెల్యేగా గెలిచిన నాటి నుండి పెండింగ్ లో ఉన్న %ఖఖీ×ణజ% ఫండ్ 60 కోట్ల బకాయి విడుదల చేయాలనీ ఇంచార్జ్ మంత్రి జూపల్లి గారికి, కలెక్టర్ గారికి, ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకుపోతే మన జిల్లాకు రావలిసిన ఫండ్ హక్కుగా కొట్లాడి తేవడం జరిగిందని అన్నారు దానికి సంబందించిన జీఓ కాపీ, తను ప్రభుత్వానికి ఇచ్చిన లేఖను మీడియకి చూపడం జరిగింది. దాన్ని కాంగ్రెస్ నాయకులు ఏదో కొత్తగా, కొత్త సంవత్సరంకి బహుమతి ఇచ్చినం అని మతి లేని మాటలు మాట్లాడటం సమంజసం కాదన్నారు. గత ప్రభుత్వం హయాంలో ఇచ్చిన ఉద్యోగ నోటిఫికేషన్ కు అపాయింట్మెంట్ లెటర్స్ ఇచ్చి 50వేల ఉద్యోగాలు ఇచ్చినం అని నిరుద్యోగులను మోసం చేస్తున్నారని అసలు కాగ్రెస్ ఏడాది లో ఇస్తానన్న 2లక్షల ఉద్యోగాలు ఎక్కడ పోయినాయి అని ప్రశ్నించారు. కాంగ్రెస్ నాయకులకు ఇచ్చిన హామీలు అమలు చేయడం చేత కాదు కాని ఎవరికో పుట్టిన బిడ్డ మాదే అని ఎత్తుకొని ముద్దాడటం బాగా వచ్చుని ఏద్దేవా చేసారు. స్పెషల్ ఫండ్ పేరుతో వచ్చిన 10 కోట్లు ఓడిపోయిన ఎమ్మెల్యే అభ్యర్థి చేతుల పెడితే దానికి లెక్క లేదు పత్రం లేదు ఎక్కడ అభివృద్ధి పనులకు వాటిని ఖర్చు చేసారో కాంగ్రెస్ నాయకులు సమాధానం చెప్పాలన్నారు. కాంగ్రెస్ నాయకులు చేసే కమిషన్ల దోపిడీకి కాంట్రాక్టర్లు ముందుకు వచ్చే పరిస్థితి లేదని పెండింగ్ లో ఉన్నకాంట్రాక్టర్ల బిల్లులు మంజూరుకి కమిషన్లు కసరత్తులు చేస్తున్నారని అన్నారు. కమిషన్ల పైన ఉన్న శ్రద్ధ, రాష్ట్ర అభివృద్ధి పైన లేకపోవడం నిజంగా



సిగ్గుచేటని పేర్కొన్నారు. ఇందూర్ జిల్లాలో పేరుకే కాంగ్రెస్ నాయకులు పెద్ద పదవుల్లో ఉన్నారు కాని జిల్లా అభివృద్ధికి తెచ్చిన నిధులు సూన్యం అని అన్నారు పీసీసీ అధ్యక్షులు ఒకాయన, కామారెడ్డి లో చెల్లని రూపాయి ఇక్కడ ఓడిపోయిన ఎమ్మెల్యే అభ్యర్థి ప్రభుత్వ సలహాదారుడు ఒకాయన, ఇందరు ఉన్న ఇందూర్ ను పట్టించుకునే సోయి లేదని మండిపడ్డారు. నియోజకవర్గ అభివృద్ధికి పార్టీలకు అతీతంగా కలిసి రావడానికి తను సిద్ధంగా ఉన్నానని కాంగ్రెస్ నాయకులు ముఖ్యమంత్రి నియోజకవర్గనికి పోయిన నిధుల్లో కనీసం 25% తెచ్చే దమ్ము మీకు ఉందా అని సవాల్ చేసారు. కాంగ్రెస్ నాయకులు నిజంగా అలా నిధులు తెస్తే తను స్వయంగా కాంగ్రెస్ పెద్దలను బహిరంగ సభ పెట్టి సన్మానం చేస్తానని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో బిజెపి కార్పొరేటర్లు, మండల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# బోదన్ ఏమ్మెల్యే చేతుల మీదుగా బినోల సోసైటి క్యాలేండర్ ఆవిష్కరణ చేసినా పాలకవర్గం

**నిజామాబాద్ ఏమ్మెల్సి కల్వకుంట్ల కవితను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి,ఆదివారం రోజున ప్రారంభించే నూతన గిడ్డంగుల ప్రారంభానికి రావాల్సిందిగా ఆహ్వానించిన పాలకవర్గ సభ్యులు**







**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:**నవిపేట్ మండలం బినోల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం యొక్క నూతన సంవత్సర క్యాలేండర్ ను శుక్రవారం రోజున హైదరాబాదులోని బోదన్ ఏమ్మెల్యే నివాసంలో ఆయన చేతుల మీదుగా క్యాలేండర్ ను ఆవిష్కరణ చేయడం జరిగింది..ఈ సందర్బంగా సంఘ ఆద్యక్షులు మగ్గరి హన్మండ్లు గారు మా సంఘంలోని సాంకేతిక కారణాల వల్ల ఆగిపోయిన 127 మంది రుణమాపి మరియు రేండు లక్షల పైన ఉన్న రైతుల యొక్క రుణమాపి తోందరగా ఆయ్యేలా చూడాలని ఏమ్మేల్యే దృష్టి కి తిసుకువేల్లడం జరిగిందన్నారు..లింగాపూర్, నాళేశ్వర్ గ్రామంలో ప్రారంభానికి సిద్దంగా ఉన్న ఎరువుల గిడ్డంగులను ఆదివారం రోజున ప్రారంబిస్తామని ఇట్టి ప్రారంభానికి ఏమ్మేల్యే సుదర్శన్ రేడ్డి గారిని మరియు ఉమ్మడి నిజామాబాద్ జిల్లాల ఏమ్మెల్సి కల్వకుంట్ల కవితను ప్రారంభానికి విచ్చేయవల్సిందిగా కోరుతు,నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపడం జరిగింది..ఈ కార్యక్రమంలో సోసైటి చైర్మన్ మగ్గరి హన్మండ్లు,నిజామాబాద్ మార్కేట్ కమిటి వైస్ చైర్మన్ జంగిటి రాంచదర్,సోసైటి ఊపాద్యాక్షులు ఖాజా ఆశమెద్దిన్,పాలకవర్గ సభ్యులు విజయ్,ఆంజాగౌడ్,ప్రదిప్ రావు,బాలుచందర్,రమణా రావు,నవిన్ రావు,గంగాదర్,సంపూర్ణ శ్రీనివాస్,సీఈవో రమేష్ గార్లు ఉన్నారు

## నూతన సంవత్సరంలో నూతనోత్తేజమే



**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:**లిగతాన్ని ప్రస్తుత జీవితంలో గణిస్తూ తప్పుఒప్పుల లెక్కలు సరిచూసుకుని ముందడుగులు వేయాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత కుంచాల అన్నారు.నిజామాబాద్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లాకోర్టు ప్రాంగణంలోని పిపి గంగారెడ్డి మెమోరియల్ హాల్ లో నిర్వహించిన నూతన సంవత్సర వేడుకలను బార్ అధ్యక్షుడు మల్లెపూల జగన్ మోహన్ గౌడ్,ఉపాధ్యక్షుడు రాజు,ప్రధాన కార్యదర్శి వసంత్ రావు,కార్యదర్శి దొన్పల్ సురేష్, కోశాధికారి దీపక్ లతో కలిసి కేక్ ను కట్ చేసి నూతన సంవత్సరంలో అందరికి శుభాలే కలగాలని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు.గడిచిన కాలం ఎన్నో పాఠాలు నేర్పిందని,జీవనపయనంలో మరెన్నో నిత్యజీవిత పాఠాలు నేర్చుకోవల్సింది ఉన్నదని ఆమె పేర్కొన్నారు. బార్ అండ్ బెంచ్ సమన్వయంతో ముందుకు సాగుతూ న్యాయార్థుల పక్షమే వెళుతున్నాయని తెలిపారు. బార్ అధ్యక్షుడు జగన్ మాట్లాడుతూ న్యాయమూర్తులు, న్యాయవాదుల ఆలోచనలు, న్యాయ వ్యవస్థపై ప్రజలు పెట్టుకున్న ఆశలకు అనుగుణంగా ఉన్నాయని అన్నారు.జ్యూడిషియరీ విలువలకు పెద్దపీట వేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో అదనపు జిల్లాజడ్జీలు ఆశాలత, శ్రీనివాస్, సీనియర్ సివిల్ జడ్జి శ్రీకాంత్ బాబు,జూనియర్ సివిల్ జడ్జీలు కుష్బు ఉపాధ్యాయ్, గోపికృష్ణ,హరి కుమార్, శ్రీనివాసరావు, న్యాయవాదులు పాల్గొన్నారు

## చదువుల తల్లి సావిత్రమ్మ పూలే స్ఫూర్తితో మహిళలు ఉద్యమించాలి

### బహుజన లెఫ్ట్ మహిళా సంఘం రాష్ట్ర కన్వీనర్ - సబ్బని లత



**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:**భారతదేశంలో తొలి మహిళా ఉపాధ్యాయురాలిగా గుర్తింపు పొందిన చదువుల తల్లి సావిత్రమ్మ పూలే బాలికల విద్య కోసం, మహిళల హక్కుల కోసం, బాల్య వివాహాలకు వ్యతిరేకంగా వితంతు పునర్వివాహం కోసం తన చివరి శ్వాస వరకు ఉద్యమించిన మహా యోధురాలు చదువుల తల్లి సావిత్రమ్మ పూలే అని బహుజన లెఫ్ట్ మహిళా సంఘం రాష్ట్ర కన్వీనర్ సబ్బని లత కొనియాడారు.ఈరోజు నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని పూలే అంబేడ్కర్ నగర్ నగర్ లో సావిత్రమ్మ పూలే 94వ జయంతి సందర్భంగా సబ్బని లత మాట్లాడుతూ తన జీవిత భాగస్వామి భారతదేశ సామాజిక విప్లవ నిర్మాత మహాత్మా జోతిబా పూలేతో కలిసి ఇరువురి అమూల్యమైన వ్యక్తిగత జీవితాన్ని బిసి, ఎస్సీ ,ఎస్టీ, మత మైనారిటీలు, అగ్రకులపేదలైన బహుజన శ్రామిక వర్గ ప్రజల హక్కుల సాధన కోసం అంకితం చేశారని వెల్లడించారు. సమాజ మనుగడ మహిళా విద్యతోనే ముడిపడి ఉంటుందని ఈరోజు మహిళలు విద్యావంతులుగా సమాజంలో గౌరవమర్యాదలు పొందుతున్నారంటే మహారాష్ట్రలోని పునేలో మొట్టమొదటి సారిగా బాలికల కోసం ప్రత్యేక హాస్టల్స్ ను ఏర్పాటు చేసి విద్య అభివృద్ధి కోసం ఆ మహనీయురాలు సావిత్రమ్మ పూలే చేసిన కృషియే కారణమని చెప్పారు.ఈ కార్యక్రమంలో బహుజన లెఫ్ట్ పార్టీ (బహుజన కమ్యూనిస్టు) బిఎల్ పి రాష్ట్ర అధ్యక్షులు దండి వెంకట్, బహుజన లెఫ్ట్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.మధు,బిఎల్ టీయూ నిజామాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల రాజేందర్, బహుజన లెఫ్ట్ విద్యార్థి సంఘం జిల్లా కన్వీనర్ శ్రీమాన్, బహుజన లెఫ్ట్ మహిళా సంఘం నిజామాబాద్ నగర కమిటి నాయకులు పద్మిని వాగ్మారే, బహుజన లెఫ్ట్ పార్టీ నగర కమిటి నాయకులు ఎ.చంద్ర గౌడ్, బోగ శ్రీనివాస్ రాధా బాయి, రేణుకా ఇంకా పూలే అంబేడ్కర్ నగర్ కాలనికి చెందిన మహిళలు పాల్గొన్నారు

## మౌలాలి తాండ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎంపీడీవో.



**రెంజల్, జనవరి 03(ప్రజాజ్యోతి ):** రెంజల్ మండల కేంద్రంలోని మౌలాలి తండ గ్రామంలో గల పాఠశాలను శుక్రవారం రోజున వెంకటేష్ జాదవ్ చేశారు.ఈ సందర్భంగా ఆయన పాఠశాలలో రికార్డులను పరిశీలించి ఉపాధ్యాయులు సమయపాలన పాటిస్తున్నారా లేదా అని ప్రధానోపాధ్యాయులకు అడిగి తెలుసుకున్నారు. అనంతరం సావిత్రిబాయి పూలే జన్మదినం సందర్భంగా పాఠశాలలోని విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సూపెరడెంట్ ఎంపీడీవో శ్రీనివాస్ ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు నిర్మల ఉపాధ్యాయులు బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## సావిత్రిబాయి పూలే జన్మదినం సందర్భంగా ఉపాధ్యాయురాలకు ఘన సన్మానం



**రెంజల్, జనవరి 03(ప్రజాజ్యోతి ):** రెంజల్ మండల కేంద్రంలోని నీల గ్రామంలో గల జిల్లా పరిషత్ పాఠశాలలో శుక్రవారం రోజున సావిత్రిబాయి పూలే జన్మదినం సందర్భంగా పాఠశాలలోని ఉపాధ్యాయురాలను ఘనంగా సన్మానించారు అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు శంకర్ మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే ను ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకొవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## నేటి సమావేశానికి రైతులు పెద్ద ఎత్తున హాజరు కావాలి మాజీ ఎంపీపీ మోబిన్ ఖాన్



**రెంజల్, జనవరి 03(ప్రజాజ్యోతి ):** నేడు ఏడపల్లి మండల కేంద్రంలోని సరయు కన్వెన్షన్ హాల్లో నిర్వహించనున్న నిజాం షుగర్ ఫ్యాక్టరీ పునరుద్ధరణ కొరకు రైతుల అభిప్రాయ సేకరణ సమావేశం స్థానిక ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించనున్న సమావేశానికి రెంజల్ మండల నుండి రైతులు పెద్ద ఎత్తున హాజరుకావాల ని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మాజీ ఎంపీపీ మోబిన్ ఖాన్ మండల ప్రజలకు ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సమావేశం మధ్యాహ్నం ఒంటి గంటలకు ప్రారంభం కానున్నట్లు తెలియజేశారు. అలాగే ఈ సమావేశానికి రైతులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు హాజరై సమావేశాన్ని జయప్రదం చేయవలసిందిగా కోరారు.

## పోగొట్టుకున్న మొబైల్ అందజేత



**రామారెడ్డి జనవరి 3 (ప్రజా జ్యోతి)**రామారెడ్డి మండల కేంద్రానికి చెందిన రెడ్డి పేట్ గ్రామనికి రమేష్ గత నెల క్రితం అతని యొక్క మొబైల్ రెడ్డిపేట గ్రామంలో పడిపోగా ఇట్టి విషయంలో అతను పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా సిఇఆర్ అప్ ద్వారా ట్రేస్ చేసి ఫిర్యాదుదారుడికి మొబైల్ ని అప్పగించడం జరిగింది. అని స్థానిక ఎస్సై తెలిపారు.

# కలెక్టరేట్లో ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు




















**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి: నిజామాబాద్, జనవరి 3 :** ప్రముఖ సంఘ సంస్కర్త సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను గురువారం నిజామాబాద్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (కలెక్టరేట్)లో ఘనంగా నిర్వహించారు. ప్రధాన సమావేశ మందిరంలో జరిగిన ఈ కార్యక్రమంలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి అదనపు కలెక్టర్ అంకిత్, ఇతర జిల్లా అధికారులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అట్టడుగు వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహనీయురాలు సావిత్రిబాయి పూలే అని కొనియాడారు. అనేక ఆంక్షలతో కూడిన నాటి సమాజంలోనూ తన భర్త జ్యోతిరావు పూలే ప్రోత్సాహంతో సావిత్రిబాయి చదువు నేర్చుకుని ఉపాధ్యాయురాలు అయ్యారని గుర్తు చేశారు. విద్యను అభ్యసిస్తేనే స్త్రీ విముక్తి సాధ్యమవుతుందని గ్రహించిన సావిత్రిబాయి, సాటి మహిళలను విద్యావంతు లుగా తీర్చిదిద్దాలనే సంకల్పంతో బాలికల పాఠశాలను ప్రారంభించి మహిళా చైతన్యానికి బాటలు వేశారని, తద్వారా ఆధునిక భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయు రాలిగా కీర్తి గడించారని అన్నారు. అస్పృశ్యత, అంటరాని తనం, కులవివక్షత వంటి సామాజిక రుగ్మతలను నిర్మూలిం చేందుకు పూలే దంపతులు చేసిన పోరాటం, చూపిన తెగువ స్ఫూర్తిదాయకమని అన్నారు. ఆనాటి ఆధిపత్య వర్గాల సామాజిక కట్టుబాట్ల కారణంగా ఎన్ని అవాంతరాలు ఎదురైనా, వాటిని లెక్కచేయకుండా మహిళల విద్యాభివృద్ధికి అకుంఠిత దీక్షతో కృషి చేసిన ధీశాలి సావిత్రిబాయి పూలే అని ప్రశంసించారు. ఆ మహనీయురాలి స్ఫూర్తితో మహిళల అభ్యున్నతి కోసం కృషి చేయాలని, అప్పుడే ఆమె ఆశయ సాధనకు కృషి చేసినట్లు అవుతుందని అన్నారు. సావిత్రిబా యి సేవలను గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం ఇకనుండి ఆమె జయంతిని పురస్కరించుకుని ప్రతియేటా జనవరి 3 వ తేదీన మహిళా ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించాలని నిర్ణయిం చిందని తెలిపారు. ఈ సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాం యునులుగా ఎంపికైన సాలూర ఎం.ఈ.ఓ మంజూష, వేల్పూర్ ఎం.ఈ.ఓ రేణుక, సుద్దపల్లి గిరిజన ఆశ్రమ పాఠశాల పీ.డీ సంధ్యారాణి, నాగారం ఉర్దూ మీడియం రెసిడెన్షియల్ పాఠశాలకు చెందిన హలీమా బేగం, బాల్కొండలోని జ్యోతిబాపూలే బాలికల పాఠశాల ఉపాధ్యాయిని ఎల్.ఉవ రాదేవి, జూనియర్ లెక్చరర్ నూరున్నీసా బేగం, జాతీయ గ్రహీత విజయలక్ష్మి, రాష్ట్రస్థాయిలో అవార్డు పొందిన ఏ.స్వరూపలను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారిణి కృష్ణవేణి, జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్, జిల్లా ఇన్ఫర్మేటిక్ ఆఫీసర్ మధు, డీఎంహెచ్ఓ డాక్టర్ రాజశ్రీ, కలెక్టరేట్ ఏ.ఓ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు

## ఎర్ర పహాడ్ లో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు



**తాడ్వాయి జనవరి 3(ప్రజా జ్యోతి)**తాడ్వాయి మండలంలోని ఎర్ర పహాడ్ గ్రామంలో సావిత్రిబాయి పూలే జయంతి ఘనంగా నిర్వహించారు. గ్రామ అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు గైని రాజలింగం మాట్లాడుతూ.. ప్రతి మహిళ సావిత్రిబాయి పూలే ను ఆదర్శంగా తీసుకోవాలని తెలిపారు. ఆమె గొప్ప సంఘసంస్కర్త, మహిళా లోకానికి మొట్టమొదటి మహిళా గా ఆదర్శంగా నిలిచారని తెలిపారు. అనంతరం సావిత్రిబాయి పూలే విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు గైని రాజలింగం , బండల రాజయ్య, శంకర్ గౌడ్ ,సాయిలు, రాజు, బాలయ్య, శంకర్ ,సిద్ధ రాములు పాల్గొన్నారు.

## ప్రతి మహిళ సావిత్రిబాయి బాటలో నడవాలి



**తాడ్వాయి జనవరి 3(ప్రజా జ్యోతి)**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళా ఉపాధ్యాయ దినోత్సవం ను సామాజిక సంస్కర్త భారత దేశపు తొలి ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా ఘనంగా నిర్వహించాలని నిర్ణయించింది .ఈ సందర్భంగా జడ్.పి.హెచ్.ఎస్ కృష్ణాజి వాడి పాఠశాలలో ఏర్పాటు చేస్తున్న సమావేశంలో ప్రధానోపాధ్యాయులు రామస్వామి గారు మహిళా ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ..ఆ రోజుల్లోనే సావిత్రిబాయి పూలే సమాజంలోని రుగ్మతలను తొలగించడానికి భర్త యొక్క ప్రోత్సాహంతో సత్యశోధక పాఠశాలను నెలకొల్పి బాలికల విద్య కోసం ఎనలేని సేవ చేసిన సంఘసంస్కర్త అభ్యుదయవది అని పేర్కొనడం జరిగింది. విద్యార్థిని ,విద్యార్థులు కూడా సావిత్రి గారి జీవిత విశేషాలను తెలుసుకొని ఆమె బాటలో సంఘానికి సమాజానికి తోడ్పడాలని సూచించడం జరిగింది. ఈ సందర్భంగా సన్మానం పొందిన మహిళా ఉపాధ్యాయులు మాట్లాడుతూ మాకు ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశం మరువలేనిదని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహిళా ఉపాధ్యాయులు నివేదిత శ్వేత వాణిశ్రీ సుజాత శారద మరియు ఉపాధ్యాయ బృందం గిరి రమేష్ గంగాధర్ శ్రీహరి బాబురావు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

# జాతీయ బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో సావిత్రిబాయి జయంతి వేడుకలు



**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:**జాతీయ బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే విగ్రహానికి ఘన నివాళిలు అర్పించారు. సావిత్రిబాయి పూలే 194వ జయంతి సందర్భంగా స్థానిక ఐటిఐ గ్రౌండ్ లో గల సావిత్రిబాయి పూలే 194వ జయంతి సందర్భంగా విద్యార్థి సంఘం ఉమ్మడి జిల్లాల అధ్యక్షులు నవాతే ప్రతాప్ మాట్లాడుతూ భారతదేశ మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే అని, ఆనాడే మహిళలు చదువుకుంటే విజ్ఞానం పెరుగుతుందని పాఠశాలలు ప్రారంభించి ఎన్ని అడ్డంకులు, అవమానాలు వచ్చిన ఎదుర్కొని నిమ్న జాతి కోసం కుల మతాలకతీతంగా కృషి చేసిన సామాజిక ఉద్యమ నాయకురాలు సావిత్రిబాయి పూలే అని కొనియాడారు. వారి ఆశయ సాధన కోసం బీసీ సంఘాలన్నీ సమిష్టిగా ఏకం కావాలని సామాజిక న్యాయం కోసం ఉద్యమించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీరామ్, నర్సింలు, శేఖర్, ప్రవీణ్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా సావిత్రిబాయి పులే జయంతి వేడుకలు



### - జాతీయ బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు రాజీవ్ కుమార్

**తాడ్వాయి జనవరి 3 (ప్రజా జ్యోతి)** భారతదేశ మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సంఘసంస్కర్త ,ఉద్యమ స్ఫూర్తి ప్రదాత సావిత్రిబాయి పూలే జయంతి కార్యక్రమం తాడ్వాయి మండల కేంద్రంలోని బాలికల గురుకుల పాఠశాలలో ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ..సావిత్రిబాయి పూలే చరిత్రను విద్యార్థులకు తెలుపుతూ ,స్ఫూర్తిదాయకంగా సమాజంలో అభ్యున్నత దిశగా మహిళా శక్తి ఎదగాలని సూచించడం జరిగింది . సావిత్రిబాయి పూలేను ప్రతి మహిళ ఆదర్శంగా తీసుకోవాలని తెలిపారు. అనంతరం మహిళ ఉపాధ్యాయురాలను శాలువాతో సత్కరించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు, బీసీ ఉద్యమాల



సూర్యుడు ఆర్ కృష్ణయ్య అనుచరుడు రాజీవ్ కుమార్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు వెంకటరెడ్డి, బీసీ యువజన సంఘం మండల అధ్యక్షులు శ్రీకాంత్,బీసీ అనిల్ శంకర్ యువజన నాయకులు, మాజీ సర్పంచ్ సంజీవులు,వీడిసి మేకల రాజు, మాజీ ఎంపిటిసి జలంధర్ రెడ్డి ,సుధాకర్ రావు,మండల ప్రజా ప్రతినిధులు, తాడ్వాయి మండల ఎస్సై వెంకటేశ్వర్లు, బాలికల గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్ ,ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# గాయిత్రి అగ్రో ఇండస్ట్రీస్ రైస్ మిల్లు ను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్





**కామారెడ్డి బ్యూరో, జనవరి 3 (ప్రజాజ్యోతి):** గాయిత్రి అగ్రో ఇండస్ట్రీస్ రైస్ మిల్లు ను కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.సి.ఏం.ఆర్. సరఫరా వేగవంతం చేయాలనీ జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. శుక్రవారం పాల్వంచ మండలం భవానీపేట్ గ్రామంలోని గాయిత్రి అగ్రో ఇండస్ట్రీస్ రైస్ మిల్లు ను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, సి.ఏం.ఆర్. సరఫరా త్వరితగతిన చేయాలని అన్నారు. ప్రభుత్వం కేటాయించిన ధాన్యం, సరఫరా చేయాల్సిన బియ్యం వివరాలను పౌరసరఫరాల అధికారులను అడిగి తెలుసుకున్నారు. రైస్ మిల్లును శుభ్రంగా ఉంచాలని మిల్లు యజమానికి తెలిపారు. ఈ కార్యక్రమంలో పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ రాజేందర్, జిల్లా పౌరసరఫరాల అధికారి మల్లికార్జున్ బాబు, తహసీల్దార్ లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర శిక్షా ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి





## - రాష్ట్ర డిప్యూటీ కలెక్టర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పుట్ట శ్రీనివాస్ రెడ్డి

**కామారెడ్డి బ్యూరో జనవరి 3 (ప్రజాజ్యోతి):** తెలంగాణ విద్యాశాఖ సమగ్ర శిక్ష ఉద్యోగుల నిరవధిక సమ్మెలో భాగంగా 25వ రోజు సావిత్రిబాయి పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం రాష్ట్ర డిప్యూటీ కలెక్టర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పుట్ట శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, సమగ్ర శిక్ష ఉద్యోగులు చేస్తున్న సేవలు మరువలేనివని గత కొన్ని రోజుల నుంచి చేస్తున్న పోరాటం న్యాయమైనదని ప్రభుత్వం గుర్తించి సమస్యలను పరిష్కరించాలని, ఉద్యోగుల సమస్యలు పరిష్కారం అయ్యేవరకు తమ సంఘం మద్దతు ఉంటుందని తెలిపారు. అనంతరం జిల్లా ఉపాధ్యాయుల ఐక్యవేదిక కమిటీ సభ్యులు మాట్లాడుతూ, ప్రభుత్వం మొండి వైఖరి మానాలని విద్యా బోధన బంద్ అయిన ఎమ్మార్సీలకు తాళాలు పడిన ప్రభుత్వం పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు. సందర్భంగా టి పి టి ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు అనిల్ కుమార్ మాట్లాడు తూ,ప్రభుత్వం ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలన్నారు. రాబోయే క్యాబినెట్ సమావేశంలో తమ సమస్యలు లేవనెత్తి పరిష్కరించుకుంటే సమ్మెను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.టి టి ఎఫ్ స్టేట్ ప్రెసిడెంట్ అనిల్ కుమార్, జిల్లా అధ్యక్షులు లింగం, యస్ సి, యస్ టీ సంఘం జిల్లా అధ్యక్షకార్యదర్శిలు ప్రవీణ్,సంగయ్య,డిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎంపీ ప్రభాకర్, జిల్లా అధ్యక్షులు అంబిర్ మనోహర్, ప్రధాన కార్యదర్శి లక్ష్మీరాజ్యం, పిఆర్టియు జిల్లా అధ్యక్షులు కుశాల్, ఎస్టియు జిల్లా అధ్యక్షులు ఆకుల బాబు, బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు, క్యాతం సిద్ధిరాములు, ప్రాథమిక ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుల జిల్లా అధ్యక్షులు పందిరి రాజేష్, యు ఎస్ ఎస్ జిల్లా అధ్యక్షులు, ఉపాధ్యాయ సంఘ నాయకులు శ్రీహరి, సత్యం, ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు యాదయ్య, సంతోష్, ఉపాధ్యాయ సంఘాల జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, ఉపాధ్యాయ సంఘాల జాక్టో కామారెడ్డి శాఖ సమగ్ర శిక్ష కుటుంబ సభ్యులు చేస్తున్న నిరవధిక సమ్మెకు పూర్తిస్థాయి మద్దతు తెలుపుతూ వారి డిమాండ్ ను ప్రభుత్వము పరిగణలోకి తీసుకొని తక్షణమే పరిష్కరించాలని కామారెడ్డి జిల్లా శిబిరం వేదికగా డిమాండ్ చేశారు. జిల్లా సంఘం అధ్యక్షులు సత్యనారాయణ నాయకులు సంపత్, వాసంతి, రాములు, సంతోష్ రెడ్డి,వనజ, కాళిదాస్, వీణ,మాధవి,శైలజ, సంధ్య,దినేష్, తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు

## - మండల యూత్ అధ్యక్షుడు అఖిల్ రావు



**తాడ్వాయి జనవరి 3(ప్రజా జ్యోతి)**తాడ్వాయి మండలం దేమె కాలన్ గ్రామంలో ఎమ్మెల్యే మదన్మోహన్ ఆదేశాల మేరకు ఇందిరమ్మ ఇల్లు ఇంటింటి సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా తాడ్వాయి మండల యూత్ అధ్యక్షులు మాటాడుతూ అర్హులైన పేదలందరికీ రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు ఇస్తుందని తెలిపారు. తప్పుడు ప్రచారాలను నమ్మ వద్దని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల యూత్ అధ్యక్షుడు అఖిల్ రావు, గ్రామ అధ్యక్షుడు పుట్ట రమేష్, యూత్ అధ్యక్షుడు చందు ఇందిరమ్మ కమిటీ సభ్యులు అంబీర్ చంద్రకళ ,రాపోల్ సవిత, గడ్డ బాలరాజు, చక్క సాయ గౌడ్ ,బాణాల ప్రకాష్ రెడ్డి, గ్రామపంచాయతీ సెక్రటరీ అనిల్ ,శ్రీను, హరీష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ఓల్డ్ ఏజ్ హొమ్ ప్రారంభోత్సవానికి ఏర్పాట్లు చేయాలి - కలెక్టర్



**కామారెడ్డి బ్యూరో, జనవరి 3 (ప్రజాజ్యోతి):** ఓల్డ్ ఏజ్ హోమ్ ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. శుక్రవారం స్థానికంగా ఓల్డ్ ఏజ్ హోం నూతనముగా నిర్మించిన భవనాన్ని కలెక్టర్ సందర్శించి పరిశీలించారు. ఓల్డ్ ఏజ్ హోం నిర్మాణ పనులు పూర్తయినందున ప్రారంభోత్సవానికి ఏర్పాట్లు చేయాలని సూచించారు. నీటి సరఫరాకు పైప్ లైన్ బోరు నుండి వేయాలని ఇంజనీరింగ్ అధికారులకు తెలిపారు. భవనం చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ చైర్మన్ రాజన్న, మున్సిపల్ కమీషనర్ స్పందన, పంచాయతీ రాజ్ ఈఈ దుర్గా ప్రసాద్, మిషన్ భగీరథ ఈ ఈ రమేష్, సిడిపీఓ రోచిష్మ, తహసీల్దార్ జనార్ధన్, ఇతర ఇంజనీరింగ్ సిబ్బంది పాల్గొన్నారు.



## వరకట్నం కోసం భార్యని హత్య చేసిన భర్తకు జీవిత ఖైదు, జరిమానా - ఎస్పీ సింధు శర్మ..



**కామారెడ్డి బ్యూరో, జనవరి 3 (ప్రజాజ్యోతి):** వరకట్నం కోసం భార్యను హతమార్చిన నిందితునికి జీవిత ఖైదీ తో పాటు 3000/- రూపాయల జరిమానా న్యాయస్థానం విధించినట్లు ఎస్పీ సింధు శర్మ శుక్రవారం తెలిపారు. ఫిబ్రవరి, 28,2021న ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించగా, కట్టుకున్న భర్త హత్య చేసినట్లు నిర్ధారణ అయింది అన్నారు.లింగంపేట మండలం సూరాయిపల్లి కి చెందిన రగవపల్లి విజయ(28)ను భర్త రమేష్ భార్యను ఇష్టం వచ్చినట్టు కొట్టి వేధించగా వేధింపులు భరించలేక ఆత్మహత్య చేసుకున్నట్లు మృతురాలి సోదరుడుమలావత్ భాస్కర్( 32) ఫిర్యాదు చేశారన్నారు.సురాయిపల్లి తాండకు చెందిన రామావత రమేష్ తో వివాహం జరిగిందని, నిందితుడు వివాహం తరువాత తరచూ తన బార్యను (మృతురాలు) డబ్బులు తీసుకురమ్మని పలుసార్లు వేధించడం జరిగింది, మృతురాలు వేధింపు భరించలేక పుట్టింటికి తేదీ 27.02. 2021 న వెళ్ళిందని, లింగంపేటలో పెద్ద మనుషుల సమక్షంలో మాట్లాడి తిరిగి అత్తగారి ఇంటికి పంపడం జరిగిందని ,తిరిగి ఇంటికి వెళ్లి పోయిన తరువాత అదే రోజు సాయంత్రం 6 గంటల సమయంలో నిందితుడు( రమేష్), తన బార్య విజయ ను లింగంపేట బస్టాండ్ సి సి రోడ్డు వద్ద తీసుకెళ్లి గొడవ పెట్టుకుని ఆమెని ఇష్టం వచ్చినట్లు కొట్టి , తల ను సి సి రోడ్డుకేసి కొట్టగా ఆమెకు తలకు బలమైన గాయం కాగా అప్పుడు అక్కడ ఉన్న వాళ్ళు చూసి మృతురాలిని చికిత్స కు లింగంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకు వెళ్లగా తదుపరి కామారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రి తరలించినట్లు , సీరియస్ గా ఉన్నదని నిజాంబాద్ గవర్నమెంట్ హాస్పిటల్ తరలించగా 28.02. 2021 న,ఉదయం 08 గంటలకు మరణించి నది. విజయ ను కొట్టి హత్య చేశారని ఫిర్యాదు మేరకు లింగంపేట పోలీసు స్టేషన్ నందు కేసు పరిశోదన లో బాగముగా మృతురాలు ఇంటి ప్రక్కన, కుటంబ సభ్యులను, గ్రామస్తులను విచారించి నేరస్తుడిగా రామావత రమేష్ వయసు (30),అరెస్ట్ చేయడం జరిగింది. ఈ విషయములో నేరస్తుడిపై కోర్టులో అభియోగ పత్రం వేయడం జరిగింది. నిందితుడు రామావత రమేష్ ,వ్యవసాయం పని చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. నిందితుడు మద్యానికి బానిసై భార్య విజయ తో గొడవపడి శారీరకముగా మానసికమ ుగా అదనపు కట్నం గురించి వేధించి చివరికి హత్య చేయడం జరిగిందని, ఈ విషయములో నేరస్తుడిపై కోర్టు యందు అభియోగ పత్రం వేయడం జరిగిందని అన్నారు. కేసులో సాక్షులను విచారించి, సాక్షాదారాలను పరిశీలించి కేసు రుజువు కావడం జరిగినదని జిల్లా ప్రధాన న్యాయ మూర్తి డాక్టర్ సిహెచ్, వి, ఆర్, ఆర్, వర ప్రసాద్ నిందుతునికి జీవిత ఖైదుతో పాటు 3000 /- రూపాయ ుల జరిమానా విధిస్తూ తీర్పు ఇచ్చారన్నారు. ఈ కేసును పద్దతిలో విచారణ చేసిన ఎల్లారెడ్డి సిఐ రాజాశేఖర్ , య ుస్ ఐ శ్రీకాంత్, ప్రసూత పోలీసు తరపున వాదనలు వినిపించిన పీపీ రాజగోపాల్ గౌడ్, కోర్టు లో సాక్షులను ప్రవేశపెట్టిన ప్రస్తుత సిఐ రవీంద్ర నాయక్, ప్రస్తుత ఎస్ఐ సుధాకర్, కోర్టు లైజనింగ్ ఆఫీసర్ ఎస్ఐ టి. మురళి, కోర్ట్ కానిస్టేబుల్ సాయిలు లను జిల్లా ఎస్పీ అభినందించారు.

## మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలుగా సావిత్రి బాయి వెనుకబడిన తరగతుల కోసం ఆమె ఎంతో కృషి చేశారు -జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

**కామారెడ్డి బ్యూరో, జనవరి 3 (ప్రజాజ్యోతి):** సావిత్రి బాయి జీవిత చరిత్ర ను ఆదర్శంగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. సావిత్రి బాయి పూలే జన్మదినం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం జనవరి 3 న మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా అధికారికంగా కార్యక్రమాన్ని నిర్వహించాలని ఉత్తర్వులు జారీచేసింది శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడ ుతూ, మహిళల కోసం సావిత్రి బాయి ఎన్నో కార్యక్రమాలు నిర్వహించి మహిళలకు విద్యాబోధన చేయడం జరిగిందని తెలిపారు.భర్త జ్యోతిరావు పూలే సహకారంతో పాఠశాలలు ఏర్పాటు చేసి మహిళలకు విద్యాబో ధన అందించడం జరిగిందని తెలిపారు. సావిత్రి బాయి నిఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయ ురాలుగా సావిత్రి బాయి పనిచేశారని తెలిపారు. వెనుకబడిన తరగతుల కోసం ఆమె ఎంతో కృషి చేశారని వివరించారు. అదనపు కలెక్టర్ వి.విక్టర్ మాట్లాడుతూ,సామాజిక సేవా కార్యక్రమాలను సావిత్రి బాయి నిర్వహించారని, పెద వర్గాలవారికి విద్యను అందించిన వ్యక్తి అని అన్నారు. అనంతరం విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ, మహిళా ఉపాద్యూరాళ్లను శాలువాలతో సత్కరించారు. ఈ





కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా విద్య శాఖాధికారి రాజు, వివిధ సంఘాల ప్రతినిధులు, ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు, టీచర్లు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు



**నాగిరెడ్డిపేట్,జనవరి03(ప్రజాజ్యోతి):** నాగిరెడ్డిపేట మండలంలోని మాల్తుమ్మెద గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సావిత్రి భాయ్ పూలే జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించా రు.ఈ సందర్భంగా ఆమె చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. పాఠశాల ఉపాధ్యాయులు మాట్లాడుతూ సావిత్రి బాయ్ పూలే గారు అణగారిన వర్గాల హక్కుల కోసం జ్యోతి రావు పూలే గారితో కలిసి ఎంతోమ ందికి విద్యను అందించిన మహనీయురాలని మన దేశంలో మొట్ట మొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా పనిచేసి నేటికీ ఎంతో మంది మహిళలకు అమే జీవితం ఆదర్శనీయమని కొనియాడారు.పూలే గారు ఇద్దరు దంపతులు సమాజంలో విద్య యొక్క ప్రాధాన్యతను తెలియజేస్తూ ఏన్నో పాఠశాలను ప్రారంభించి ప్రతిఒక్కరికీ అక్షర జ్ఞానం చేసారు.. అలాంటి మహానియురాలిని వారి జయంతి సందర్భంగా స్మరించుకోవడం చాలా గర్వంగా ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు..

## ప్రతి మహిళ సావిత్రిబాయి పూలే ను ఆదర్శంగా తీసుకోవాలి

**తాడ్వాయి జనవరి 3(ప్రజా జ్యోతి)** భారతదేశపు తొలి ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా నివాళులర్పించిన పి ఆర్ టి యు జిల్లా అధ్యక్షులు అంబీర్ మనోహర్ రావు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ..సావిత్రిబాయి పూలే సమాజంలోని రుగ్మతలను తొలగించడానికి భర్త యొక్క ప్రోత్సాహంతో సత్యశోధక పాఠశాల నెలకొల్పి బాలికల విద్య కోసం ఏనలేని సేవ చేసిన గొప్ప సంఘసంస్కర్త, అభ్యున్నవాది అని తెలిపారు. నేటి బాలికలు ఆమెను ఆదర్శంగా తీసుకొని సమాజానికి తోడ్పడాలని తెలిపారు. అనంతరం ఆమెకు పూలమాల సమర్పించి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టి ఆర్



టి యు తెలంగాణ కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు అంబీర్ మనోహర్ రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి జనపాల లక్ష్మీరాజం, ఎస్ ఎస్ ఏ ఉద్యోగ నాయకులు పాల్గొన్నారు.

## సివిల్ సప్లయ్ సమ్మెకు మద్దతు, ఏఐటీయూసీ రాష్ట్ర నాయకులు విఎల్ నరసింహారెడ్డి




కామారెడ్డి బ్యూరో, జనవరి 3 (ప్రజాజ్యోతి): కామారెడ్డి జిల్లా ఆర్డీవో కార్యాలయం ముందు సివిల్ సప్లై అమాలీల సమ్మెలో భాగంగా మోకాళ్లపై నిలబడి నిరసన తెలిపారు. కార్మికులు 3, రోజులుగా జిల్లావ్యాప్తంగా రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు జీవోను వెంటనే అమలు చేయాలని పెరిగిన ధరలు ఎగుమతి దిగుమతి క్వింటాలుకు 29 రూపాయలు ఇవ్వాలని, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని కార్మికులకు జిల్లాలో సొంత గోదాములు నిర్మించాలని మహిళా స్లిప్పర్స్ కనీస వేతనం ఇవ్వాలని మూడు రోజులు గా ఆందోళన చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం అధికారులు పట్టించుకోవడంలేదని వారన్నారు. సివిల్ సప్లై హమాలీల సమస్యలు పరిష్కరించకుంటే భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని వారన్నారు. మూడవరోజు మోకాలపై నిరసన కు . ఏఐటీయూసీ రాష్ట్ర సీనియర్ నాయకులు విఎల్ నరసింహారెడ్డి మద్దతు తెలిపారు. ఈ ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు పి బాలరాజు ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు ఎల్ దశరథ్ ఈ కార్యక్రమంలో హమాలి కార్మికులు . బీరయ్య బాజీ శ్రీనివాస్ సంపత్ గంగరాజు భీమయ్య కృష్ణ బీరయ్య సాయిలు శ్రీకాంత్ ప్రసాద్ సాయిలు శ్రీకాంత్ బాలమల్లు ప్రవీణ్ రాజశేఖర్ ఎల్లేశం మహేష్ పద్మ పాల్గొన్నారు.

## నేడు పోచారం ప్రాజెక్ట్ నుంచి నీటి విడుదల



నాగిరెడ్డిపేట్,జనవరి03(ప్రజాజ్యోతి): యాసంగి పంటల సాగు కోసం పోచారం ప్రాజెక్ట్ నుంచి నీటిని విడుదలను స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు,జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ శనివారం విడుదల చేయనున్నట్లు ఇరిగేషన్ డీఈ వెంకటేశ్వర్లు ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే మధ్యాహ్నం 2 గంటలకు పోచారం ప్రధాన కాలువ ద్వారా నీటిని విడుదల చేస్తారని, ఆయకట్టు రైతులు అవసరాలకు అనుగుణంగా నీటిని పొదుపుగా వాడుకోవాలని పదిహేను రోజులకు ఒక తడి చొప్పున నీటిని విడుదల చేసి పది రోజులు నిలిపివేస్తామని రైతులు ఆరుతడి పంటలు వేసుకోవాలని సూచించారు.

# అదనపు 33 కేవీ విద్యుత్ లైను ప్రారంభం



రామారెడ్డి జనవరి 3 (ప్రజా జ్యోతి)రామారెడ్డి మండలంలో గల పోసానిపేట్ 33/11కేవీ సబ్ స్టేషన్ కు అదనపు 33 కేవీ విద్యుత్ లైన్ 4.35 కేఎం రామారెడ్డి 33/11కేవీ సబ్ స్టేషన్ నుండి ప్రారంభించుకోవడం జరిగింది. ఈ అదనపు విద్యుత్ లైన్ వల్ల పోసానిపేట్ మరియు మర్కల్ సబ్ స్టేషన్ లకు కామారెడ్డి నుంచి ఉన్న పోసానిపేట్ 33కేవీ లైనుకు ఏదైనా అంతరాయం ఏర్పడి నప్పుడు రామారెడ్డి సబ్ స్టేషన్ నుండి పోసానిపేట సబ్స్టేషన్ కు సరఫరా చేయవచ్చు .ఈ యొక్క లైను రామారెడ్డి, పోసానిపేట్ 33/11కేవీ సబ్ స్టేషన్ లనే కాకుండా రెడ్డి పేట్ 132/33 కేవీ, కామారెడ్డి 132/33 కేవీ సబ్ స్టేషన్ లకు ఉపయోగపడుతుంది. ఈ అదనపు విద్యుత్తు లైను పోసానిపేట్ సబ్ స్టేషన్ పరిధిలో గల రైతుల ఎన్నో సంవత్సరాల తీరని కల నెరవేరి నందుకు అలాగే లైన్ వేసేటప్పుడు ఎన్నో అడ్డంకులను అధిగమించి పూర్తి చేసినందుకు విద్యుత్ శాఖ అధికారులకు,రామారెడ్డి మండల ఏఈ కి రైతులందరూ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ అదనపు 33 కేవీ విద్యుత్ లైన్ వల్ల పోసానిపేట సబ్ స్టేషన్ పరిధిలో గల పోసానిపేట, గిద్ద, రంగంపేట, గోకుల్ తాండ గ్రామాలకు అలాగే మర్కల్ సబ్ స్టేషన్ పరిధి లోగల మర్కల్, తిరుమన్ పల్లి, ఉప్పల్వాయి, మోషన్ పూర్ గ్రామాలకు అంతరాయం లేని విద్యుత్ సరఫరాను



అందించడం వీలవుతుందని రైతులందరూ హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యుత్ శాఖ అధికారి శ్రావణ్ కుమార్, డివిజనల్ ఇంజనీర్ కళ్యాణ్ చక్రవర్తి, అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ నరేష్ కుమార్, ఏఈ లక్ష్మీనరసింహ,విద్యుత్ శాఖ సిబ్బంది. రైతులు పాల్గొన్నారు.

# ఎల్లారెడ్డి నియోజకవర్గంలో 32 ,953 రైతు కుటుంబాలకు, రూ, 237 కోట్ల రుణమాఫీ ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు

## ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు కృషి



**నాగిరెడ్డిపేట్,జనవరి03 (ప్రజాజ్యోతి): కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం ఎల్లారెడ్డి యోజకవర్గంలో 32,953 రైతు కుటుంబాలకు నాలుగు దఫాలుగా రూ.237 కోట్ల రూపాయల రుణమాఫీ జరిగింది. ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు కృషి మేరకు రైతులకు రుణమాఫీ జరిగింది. మండలాల వారిగా గాంధారి మండలం లో 5256 రైతు కుటుంబాలకు 44కోట్ల 21లక్షల 10వేల 537 రూపాయలు రుణమాఫీ జరిగింది. లింగంపేట్ మండలంలో 3365 కుటుంబాలకు 17కోట్ల 59లక్షల 3వేల 127 రూపాయలు నాగిరెడ్డిపేట్ మండలంలో 5251 కుటుంబాలకు 28 కోట్ల 15లక్షల 74వేల 876 లక్షల రుణమాఫీ. రామారెడ్డి మండలంలో 3009 కుటుంబాలకు 24కోట్ల 64లక్షల 20వేల 276 రూపాయలు రుణమాఫీ జరిగింది. సదాశివానగర్ మండలంలో 5030 కుటుంబాలకు 43కోట్ల 33లక్షల 42వేల 916 లక్షల రుణమాఫీ.తాడ్వాయి మండలంలో 4525 కుటుంబాలకు, 36 కోట్ల 57లక్షల 77వేల 706 రూపాయల రుణమాఫీ. ఎల్లారెడ్డి 4485 కుటుంబాలకు, 24కోట్ల 77లక్షల 84వేల 312 రూపాయల రుణమాఫీ. రాజంపేట మండలంలో 2022 కుటుంబాలకు 14కోట్ల 45లక్షల 50వేల 256 రుణమాఫీ జరిగినట్లు ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ప్రజా జ్యోతి దినపత్రికతో ప్రకటించారు.రైతు భరోసా కూడా ప్రతి ఒక్క వ్యవసాయం చేసే రైతుకు అందే విధంగా చూస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.**